www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
04.10.2024
సంపుటి:2 సంచిక:342

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్



- జాతీయ అవార్డుల కార్యక్రమం కోసం
- రెండు లక్షల చొప్పున రెండు పూచీకత్తులు
- జానీ మాస్టర్ కు జాతీయ అవార్డ్
- ఈ పురస్కారం అందుకొనేందుకే బెయిల్

..మిగతా 2 లో

# మూసీని సుందరీకరిస్తే.. డ్రైనేజీ నీళ్లు ఎటు పోవాలి?

- ముందు డ్రైనేజీ మీద దృష్టి పెట్టండి
- పేదల ఇండ్లు కూలిస్తే ఊరుకోం
- లక్షన్నరో కోట్లలో సగం ఖర్చుతో డ్రైనేజీ వ్యవస్థ సెట్ చేయండి
- దమ్ముంటే బడా బాబుల నిర్మాణాలు కూల్చేయండి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గతంలో కేసీఆర్ మూసీ బ్యూటీఫికేషన్అంటూ మార్కింగ్ చేసి పదేళ్ల కిందట ప్లాన్ స్టార్ట్ చేశాడని, ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే వెనక్కి తగ్గడని, దాన్నే ఇప్పుడు రేవంత్తలకెత్తుకున్నాడని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ ఛీఫ్ కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇవాళ బీజేపీ స్టేట్ఆఫీస్లో ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. ఏకపక్షంగా సీఎం రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు కూల్చడం ఏ మాత్రం న్యాయం కాదన్నారు. ఈ కూల్చివేతల విధ్వంసాన్ని ఆపాలని ఇప్పటికే సీఎంకు లేఖ రాసిన్నట్లుగా ఆయన తెలిపారు. 'పేదల ఇళ్ళ కూల్చివేతలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే ఆపేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచకుండా మూసీ సుందరీకరణ ఎవరికి కావాలి?. లక్షన్నర కోట్లల్లో సగం ఖర్చుతో సిటీలో డ్రైనేజీ వ్యవస్థ సెట్ చేయండి. డ్రైనేజీ, వరద నీటి డ్రైన్ల మీద శ్రద్ధ పెట్టండి. మూసి సుందరీకరణ అంటే ముందు రిటైనింగ్ వాల్ కట్టండి. హైడ్రాను పుట్టించిన రేవంత్

..మిగతా 2 లో

"దల ఇళ్లను కూల్చివేయడంపై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నా రేవంత్ రెడ్డి అదే దూకుడుతో ముందుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా తనను విమర్శిస్తున్న ప్రజలపైకి రేవంత్ ఎదురుదాడి చేశారు. డబ్బులు తీసుకుని మాట్లాడుతున్నారని తప్పబట్టారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు. పేదల దుఃఖం తనకు తెలుసని.. పేదవాడి కన్నీళ్లు చూడలని తాము కోరుకోవడం లేదని పేర్కొన్నారు. కుటుంబ గుర్తింపు, కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్లో ప్రారంభించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైడ్రా కూల్చివేతలపై స్పందించారు. 'హైదరాబాద్ నగరాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండి ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు. మూసీ మురికిలో బ్రతుకుతున్న పేదలకు ఇళ్లు ఇచ్చి, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'మీ ఫామ్ హౌస్లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. కేటీఆర్ అక్రమంగా నిర్మించిన మీ ఫామ్ హౌజులు కూల్చాలా వద్దా? సబితమ్మ ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా?' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# ఫామ్ హౌస్ లు కాపాడుకొనేందుకే బీఆర్ఎస్ డ్రామాలు

- అక్రమ కట్టడాలు కూల్చొద్దా?
- కొందరు పైసలు తీసుకొని సర్కారును తిడుతున్నారు
- మూసీ బాధితులకు డబుల్ బెడ్రూం ఇస్తున్నాం
- 25 వేల రూపాయలు ఇస్తున్నాం
- ఇంతకంటే ప్రత్యామ్నాయం ఏముంటుంది?
- ఫామ్ హౌస్ లు కాపాడుకొనేందుకు బీఆర్ఎస్ డ్రామాలు
- బీఆర్ఎస్ దోచిన డబ్బు మూసీ బాధితులకు పంచండి
- రేషన్ కార్డులు ఎవ్వరివీ తీసేయం..
- కొత్తోళ్లకు మాత్రమే మంజూరు చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విశాలభారతి,స్టేట్ బ్యూరో:
పేఫామ్ హౌసులు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. 'నల్లచెరువులో, మూసీ నది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది మీ పార్టీ నాయకులు కాదా?' అని నిలదీశారు. 'నేను 20 ఏళ్లు ప్రజల్లో తిరిగినవాడిని. నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు? జవహర్ నగర్లో వెయ్యి ఎకరాలు ఉంది. రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు కట్టిద్దాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేంద ర్పై తీవ్ర విమర్శలు చేశారు. 'ఇక్కడి ఎంపీ మోడీ దగ్గర నుంచి ఏం తీసుకొస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు. కానీ మూసీని అభివృద్ధి చెయ్యొద్దా ఈటలా? కేటీఆర్, హరీశ్ రావు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటెల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు' అని విమర్శించారు. 'మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇండ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళదాం రండి. నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సూచన చేస్తున్నా. నగరంలో చెరువుల లెక్క, ఆక్రమణల లెక్క తీద్దాం రండి. వందలాది గొలుసు కట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి. ఇప్పటికే చెరువులు,

..మిగతా 2 లో



# కాంగ్రెస్ నేత అజహారుద్దీన్ కు ఈడీ నోటీసులు

- హెచ్ సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అక్రమాలు
- కోట్ల రూపాయలు గోల్ మాల్
- సభ్యుల మధ్య తీవ్ర ఆరోపణలు
- తనకు సమయం కావాలన్న అజహార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ క్రికెట్ అసిసోయేషన్కు అజరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అక్రమాలు జరిగాయని నమోదైన అవినీతి కేసుల్లో ఈడీ కూడా విచారణ చేపట్టింది. అక్రమ నగదు లావాదేవీలు

..మిగతా 2 లో



# కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డికి గాయాలు

..మిగతా 2 లో

- షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి
- మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఘటన
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి
- పొంగులేటి సహా పలువురు కాంగ్రెస్ నేతల పరామర్శ

# ఇక చాలు ఆపండి..

## ఈ వివాదం ఇంతటితో ముగిద్దాం

- కొండా సురేఖ తన కామెంట్లు వెనక్కి తీసుకుంది కదా..
- ఇరు వైపులా మహిళలే ఉన్నారు కాబట్టి శాంతించండి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- సొంతపార్టీ నేతలకు సైతం చురకలు
- బహిరంగవేదికల మీద ఆచీతూచీ మాట్లాడాలని హితవు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్ట్రీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండాసురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి ఫుల్స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా

..మిగతా 2 లో



# రేవంత్.. దమ్ముంటే ఒంటరిగా మూసీకి రా..!

- మూసీ ప్రజలు నిన్ను శభాష్ అంటే ముక్కు నేలకు రాస్తా
- రాజకీయ సన్యాసం తీసుకుంటాను
- ఆరు గ్యారెంటీలకు పైసలు లేవన్నారు
- మరి మూసీ ప్రక్షాళనకు లక్షా యాభై వేల కోట్లు ఎక్కడివి?
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాడీవేడీగా మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. సెక్యూరిటీ లేకుండా మూసీ పరివాహక ప్రాంతానికి వెళ్దాం. ప్రజలు రేవంత్ను శభాష్ అంటే

..మిగతా 2 లో

# కేటిఆర్.. మీ నాన్నను ఏం చేశావ్?

## ఆయనసలు కనిపించడం లేదు


- ఫామ్ హౌస్ లోనైనా ఉన్నారా? లేరా?
- బతికేఉన్నాడా? తలపగలగొట్టి చంపేశావా?
- నీకు ముందే పదవీ కాంక్ష ఎక్కువ
- బీఆర్ఎస్ ఓటమికి కేటీఆరే కారకుడు
- ఆయన పిచ్చి నిర్ణయాల వల్లే పార్టీ ఓడింది
- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేటీఆర్కు అసలే పదవీ కాంక్ష ఎక్కువ అని కేసీఆర్ బయటకు కనిపించడం లేదని.. అయన తల పగులకొట్టి చంపేశారేమో అని మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. ఫామ్హౌస్లో కేసీఆర్ ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్లో కేసీఆర్ కనిపించడంలేదని

..మిగతా 2 లో



# కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం

- న్యాయ పోరాటానికి దిగిన అక్కినేని
- మంత్రి వ్యాఖ్యల మీద భగ్గుమన్న టాలీవుడ్
- సురేఖ వ్యాఖ్యల మీద టాలీవుడ్ మండిపాటు
- ఇటువంటి కామెంట్లు సరికాదంటూ వ్యాఖ్యలు

2 లో



# సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా

- సనాతనధర్మానికి రంగు, వివక్ష లేదు.. హిందువులంతా ఏకం కావాలి
- సెక్యులరిజం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు
- అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటా
- ఏపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

..మిగతా 2 లో



# ఫామ్ హౌస్ లు కాపాడుకొనేందుకే బీఆర్ఎస్ డ్రామాలు

**మొదటిపేజీ తరువాయి**

నాళాలు మూసుకుపోయాయిఇలాగే చూస్తే, ఇం కొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు.

'పేదల దుఃఖం నాకు తెలుసు. పేదవాడి కన్నీళ్లు చూడలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు అది చెప్పండి. మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వాళ్లు పేదలకు ఏం చేద్దామో చెప్పండి' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 'మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. ప్రధాని మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటెల రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా?' అని ఈటల రాజేందర్‌కు సవాల్ విసిరారు.

'మీలాంటి సన్నాసుల కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవాళ్లకే సంచుల గురించి తెలుస్తది. ఇండ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరు' అని ముఖ్యమంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకువచ్చేందుకు సర్కార్ రెడీ అయింది. సికింద్రాబాద్‌లో సీఎం రేవంత్ ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే కాన్సెప్ట్‌తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వ హయంలో రేషన్‌కార్డు కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారన్నారు. అయినా అర్హులకు రేషన్ కార్డులు అందించలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. కొత్తగా రేషన్ కార్డులు లేకపోవడంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ప్రతి పేదవాడికీ కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలని సీఎం వివరించారు. రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బంధు, రైతు బీమాకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుంన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పని చేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లైన వారి, మృతి చెందినవారి వివరాలను కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చునని అన్నారు. ఈ డిజిటల్ కార్డులో ఆరోగ్యపరమైన వివరాలు కూడా పొందుపరచనున్నట్లు చెప్పారు. గతంలో ఏ వైద్యం అందింది.. ఏ మందులు వాడారు అనేది డాక్టర్లకు సులభంగా అర్థమవుతుంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా.. గత రిపోర్టులతో పని లేకుండా మీ కార్డు ద్వారా మెడికల్ హిస్టరీ మొత్తం తెలిసిపోతుందని అన్నారు. గ్రామాల నుంచి ఉపాధి కోసం పట్టణాలు, హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకునే వెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రెండు చోట్ల దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు సరిదిద్దుతామని సీఎం రేవంత్ వెల్లడించారు. మొత్తం 30 ప్రభుత్వ శాఖల దగ్గర ఉన్న సమాచారాన్ని ఒకే క్లిక్, ఒకే చోట ప్రభుత్వ అధికారులకు ఈ పథకంతో అందుబాటులో రానుందని సీఎం రేవంత్ తెలిపారు. డిజిటల్ ఫ్యామిలీ కార్డుతో రేషన్ కార్డులు రద్దవుతాయనే ప్రచారం జరుగుతోందని.. అదంతా అవాస్తవమని చెప్పారు. రేషన్ కార్డు, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రెండూ వేర్వేరని అన్నారు. వీటితో పాటు కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేయనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు.

# మూసీని సుందరీకరిస్తే.. డ్రైనేజీ నీళ్లు ఎటు పోవాలి?

**మొదటిపేజీ తరువాయి**

రెడ్డికి ధైర్యం ఉంటే ఫాం హౌజ్లు , బడా బిల్డింగ్ లు కట్టిన వాళ్ళవి కూల్చండి. ఓవైసీ ఫాతిమ కాలేజీ ఎందుకు కూల్చడం లేదు? పెద్ద పెద్ద కంపెనీలను పిలిచి, ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. పేదల ఇళ్లను కూల్చితే ఈ ప్రభుత్వం కూలిపోతుంది. పేదల ఇళ్ళ కూల్చివేతలను సహించేది లేదు. కూల్చివేతలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్న. ఇలాంటి వ్యాఖ్యలు చేసినవారిని బహిష్కరించాలి. ఇలా మాట్లాడటం కేసీఆర్ మొదలు పెట్టారు. దాన్ని కేటీఆర్ ముందుకు తీసుకెళ్లారు. సీఎం రేవంత్ కూడా కొనసాగిస్తున్నారు. మార్పు రావాల్సి ఉంది. కుటుంబాలు, మహిళల గురించి అనుచితంగా మాట్లాడటం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అలవాటు అయిందని ' అని కిషన్ అన్నారు.

# ఇక చాలు ఆపండి..

**మొదటిపేజీ తరువాయి**

ఉంటుందన్నారు. అదే టైంలో కొండా సురేఖపై కేటీఆర్ చేసిన కామెంట్స్, ట్వీట్ లను కూడా పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకి కూడా మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారు. వివాదాల జోలికి పోవద్దని సూచించారు. ఏదైనా విషయంపై మాట్లాడే టైంలో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. పదాలు వాడే క్రమంలో కంట్రోల్డ్‌గా ఉండాలన్నారు. మరోవైపు కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు.

వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

# రేవంత్.. దమ్ముంటే ఒంటరిగా మూసీకి రా..!

**మొదటిపేజీ తరువాయి**



తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఛాలెంజ్ చేశారు. దీంతో.. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్టు రాజకీయం మారిపోయింది. మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ము, ధైరం ఉంటే మూసీ బాధితుల వద్దకు ఇద్దరం కలిసే వెళ్దాం. సెక్యూరిటీ లేకుండా అక్కడికి పోదాం. మూసీ పరివాహక ప్రాంత ప్రజల రేవంత్‌ను శభాష్ అంటే నేను అక్కడే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతాను. అలాగే, రాజకీయ సన్యాసం తీసుకుంటా. రేవంత్.. ప్రజల చేత ఇంతలా తిట్టించుకున్న నాయకుడు ఎవరూ లేరు. గర్భిణీ అని చూడకుండా ఇళ్లు ఖాళీ చేయమని బెదిరించారు. కడుపు మండి మాట్లాడిన పేదలను ఐదు వేలకు అమ్ముడుపోయారని రేవంత్ అన్నారు. అద్దాల మేడలో కూర్చొన్న రేవంత్‌కు అధికారం నెత్తికెక్కింది. మూసీ ప్రక్షాళన రోడ్ మ్యాప్ ఏంటీ ? డీపీఆర్ ఏంటీ?. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. లక్షన్నర కోట్లతో ప్రాజెక్ట్ అంటే మాకు అనుమానాలు వస్తున్నాయి. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులే లేవు అంటున్నారు. ఆర్థిక వ్యవస్థ నాశనమైందని రేవంత్ చెబుతున్నారు. మరి.. లక్ష యాభై వేల కోట్లు ఎక్కడి నుండి తెస్తున్నారు. కేసీఆర్ కూడా గతంలో ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. రేవంత్ అదే తరహాలో వ్యవహరిస్తున్నారు. మోసం, అబద్ధానికి మారుపేరు రేవంత్' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డికి గాయాలు

- షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి
- మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఘటన
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి
- పొంగులేటి సహా పలువురు కాంగ్రెస్ నేతల పరామర్శ





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మహబూబాబాద్ జిల్లాలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. వేదిక కుప్పకూలటం కాంగ్రెస్ మహిళా నేత హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో చోటుచేసుకుంది. ప్రారంభోత్సవం సందర్భంగా వేదికపైకి చేరుకొని ప్రజలకు ఆమె అభివాదం చేస్తుండగా.. ఒక్కసారిగా కూలిపోయింది. వేదికపై చాలా మంది చేరుకోవంటంతో బ్యాలెన్స్ తప్పి కూలిపోయింది. ఘటనలో ఝాన్సీరెడ్డి గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆమె అనుచరులు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరగూడ్ అపోలో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమెకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా, ఝాన్సీ రెడ్డికి జరిగిన ప్రమాదంపై ఆమె అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఝాన్సీ రెడ్డి అత్త. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ పక్కా ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు ప్లాన్ చేసింది. అయితే చివరి నిమిషంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు.

ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహరించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సొంత రాష్ట్రంలోని ప్రజలకు మరింతగా సేవ చేయాలని ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. అయితే పౌరసత్వం వివాదం తలెత్తటంతో చివరి నిమిషంలో ఆమె తప్పుకున్నారు. కోడల్ని రంగంలోకి దింపి ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఎర్రబెల్లి దయాకర్‌ను ఓడించారు.

**అపోలకు కాంగ్రెస్ నాయకుల తాకిడి**

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని హైదర్ గూడ అపోలో హాస్పిటల్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుల తాకిడి ఎక్కువైంది పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తో హైదర్ గూడ హాస్పిటల్ కిక్కిరిసిపోయింది సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి గురువారం తొర్రూరు పట్టణం కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేదిక కూలి కింద పడిపోవడంతో కుడి కాలు కు తీవ్ర గాయాలు కాగా ఎడమకాలుకు స్వల్ప గాయాలు అయ్యాయి దాంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం హైదరాబాద్ హైదర్ గూడ అపోలోకు తరలించారు దాంతో విషయం తెలుసుకున్న తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడి ఝాన్సీ రెడ్డి ని పరామర్శించారు ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అపోలోకు తరలివస్తున్నారు వైద్యుల సూచన మేరకు ఝాన్సీ రెడ్డిని ఎవర్ని కాలువనీయడం లేదు దాంతో ఝాన్సీ రెడ్డితో ఉన్న పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డిని కలిసి వివరాలు తెలుసుకుంటున్నారు.

# జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్ మంజూరు అయింది. జాతీయ అవార్డుల కార్యక్రమానికి హాజరవ్వాలని అందుకుగాను బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా.. పరిశీలించిన రంగారెడ్డి న్యాయస్థానం ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ బెయిల్ మంజూరు చేసింది. అక్టోబరు 10వ తేదీ ఉదయం 10 గంటలకు కోర్టు ఎదుట హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది. రెండు లక్షల చొప్పున రెండు పూచికత్తులు సమర్పించాలని పేర్కొంది. ఈ సమయంలో మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని, అలాగే మరో మారు మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలు చేయకూడదని కోర్టు ఆదేశించింది.

# సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

ఏడు కొండలవాడికి అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటామని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన వారాహి సభలో ఆయన ప్రసంగించారు. తనకు అన్యాయం జరిగినా బయటకు రాలేదు కానీ సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోడానికి వచ్చానని పవన్ తెలిపారు. నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందనుకోలేదన్నారు. తిరుమలలో అపచారం జరుగుతోంది సరిదిద్దండి అని గతంలో తెలిపానన్నారు. సనాతన హైందవ ధర్మానికి మనం గౌరవం ఇవ్వట్లేదని ఇతర మతాలను గౌరవించేదే సనాతన ధర్మం అని పవన్ అన్నారు. కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వెంకటేశ్వరస్వామి అని తాను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడారని పవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రాయశ్చిత్త దీక్షను కూడా అవహేళన చేశారని సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటానని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మధ్య దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా దాడులు జరిగాయని దాడులు జరుగుతుంటే మనం పళ్లబిగువున బాధను భరించాలా అని ప్రశ్నించారు. హిందూ సమాజంలో ఐక్యత లేకపోవడమే దీనికి కారణమని హిందూ సమాజాన్ని కులాలు, ప్రాంతాల వారీగా విభజించారన్నారు. హిందువులంతా ఏకం కావాల్సిన సమయం వచ్చిందని అన్నారు. హిందూమతం గురించి మాట్లాడాలంటే భయపడే పరిస్థితికి వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తిడితే నోరెత్తకూడదని మనది లౌకికవాద దేశం అంటారన్నారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా అని ప్రశ్నించారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదా అని పవన్ ప్రశ్నించారు. సెక్యులరిజం అనే పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. సనాతనధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించేవారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్ ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకుంటే ఎవరూ మాట్లాడరు. సనాతనధర్మానికి రంగు, వివక్ష లేదు. మెకాలే తీసుకువచ్చిన వివక్ష ఇదంతా. సనాతన ధర్మానికి హాని తలపెట్టేవారు జాగ్రత్తగా ఉండాలి."

# సంస్కృత అకాడమీలో ముగిసిన వేదఉపన్యాసాలు

**సికింద్రాబాద్ , విశాలభారతి:** భారతీయవిజ్ఞాన పరంపరను ఆధునికులకు సులభమైన మార్గాల్లో అందజేయాలన్నతపనతో ఉజ్జయినీ లోని మహర్షి సాందీపని వేదవిద్యాప్రతిష్ఠాన్ వారి ఆర్థికసహాయంతో సంస్కృత అకాడమీ వేదవిజ్ఞానశతవ్యాఖ్యానమాలికా అనే పేరుతో వంద వేద ఉపన్యాసాల కార్యక్రమన్ని నిర్వహించారు.సుమారుగా ఒకటిన్నర సంవత్సరం నుండి ఆయా శాస్త్రాలలో కృషి చేసిన పండితులను సంప్రదించి ఆన్ లైన్ మాధ్యమం ద్వారా వంద ఉపన్యాసాలను నిర్వహించామని అకాడమీ డైరెక్టర్ ఆచార్య నీలకంఠం తెలిపారు. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, పురాణాలు, కావ్యాలు మొదలగు వివిధ విషయాలపైన చర్చించి ఈనాటి విద్యార్థులకు భారతీయ జ్ఞానపరంపర వైశిష్ట్యాన్ని తెలుపుటకు ప్రయత్నించామని ఆచార్య నీలకంఠం తెలిపారు. సంస్కృత అకాడమీలో సహాయకాచార్యుడైన డాక్టర్ సంతోష్ జోషి ఈ కార్యక్రమాన్ని అలుపెరుగకుండా నిర్వహించాడని, పండితులను సంప్రదించి వారికి యోగ్యమైన సమయాన్ని నిర్ణయించడం, శ్రోతలందరికి తెలుపడం వంటి క్లిష్టమైన పనులన్నీ శ్రద్ధతో సహనంతో నిర్వహించాడని సమాపనోత్సవంలో పాల్గొన్న వక్తలందరూ ప్రశంసించారని తెలిపారు. మరల ఇటువంటి ఉపయోగకరమైన ఉపన్యాసపరంపరని నిర్వహించాలని సభలో పాల్గొన్న శ్రోతలు అనేకమంది ఆచార్య నీలకంఠం ను ప్రార్థించారు. భారతదేశంలో ఋగ్వేదపండితులలో అత్యంత ప్రసిద్ధులైన ఆచార్య నరేంద్ర కాప్రే ఘనపాఠి, మహామహోపాధ్యాయులు న్యాయశాస్త్రనిష్ణాతులు నల్లగొండ పురుషోత్తమ శర్మ, వేదాల్లో సాంకేతిక విజ్ఞానం పై కృషి చేసిన ఆచార్య శివరామకృష్ణ, తెలంగాణా సంస్కృతభారతీ పూర్వాధ్యక్షులు శ్రీమాన్ లక్ష్మీనాథాచార్యులు ఇంకా అనేకమంది విద్వాంసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే మరో పోరు తప్పదు

- ఎమ్మెల్యే మాధవన కృష్ణారావు హెచ్చరిక

**కూకట్ పల్లి విశాలభారతి:** రాజకీయ లబ్ధి కోసం సామాన్య మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులు పెడితే ఊరుకునే ప్రసక్తి లేదని మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం నల్లచెరువు సున్నం చెరువు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాధవరం కృష్ణారావు స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సున్నం చెరువు వద్ద అక్రమ కట్టడాలు కూల్చిన కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోకి రాదని శేర్లింగంపల్లి నియోజక పరిధిలో వస్తుందని తెలిపారు. కూకట్పల్లిలోని అన్ని చెరువుల మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని 2018 లోనే మొట్టమొదటిసారిగా తనే కోరారనని గుర్తు చేశారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో జనాలకు భయాందోళనకు గురి చేస్తున్న నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ద్వారా కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించాలని గతంలో చెరువుల పరిస్థితి ఏమిటి? ఎవరు హయంలో ఎంత అక్రమాలకు గురైందని పూర్తి వివరాలను కోరడం జరిగిందని తెలిపారు. ఉన్నత అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మాధవరం కృష్ణారావు అన్నారు. దాదాపు గత 30 నుండి 40 సంవత్సరాలు నుంచి పేద ప్రజలు నివాసం ఉంటున్నారని వారికి ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదల జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఈ సందర్భంగా కృష్ణారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహా గౌడ్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత అజహారుద్దీన్ కు ఈడీ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

జరిగాయని కేసు నమోదు చేసి మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు అజహారుద్దీన్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈడీ ఎదుట హాజరయ్యేందుకు తనకు సమయం కావాలని అజరహద్దీన్ కోరినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో చాలా కాలంగాపాటు నిషేధానికి గురైన అజహారుద్దీన్ ..నిషేధ కాలం తర్వాత క్రికెట్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేన్ అధ్యక్షుడిగా గెలిచారు. అయితే ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 2019 నుంచి 2023 వరకు ఆయన అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సమయంలో జరిగిన అవకతవలపై అనేక ఆరోపణలువచ్చాయి. సభ్యుల మధ్య కూడా తీవ్ర విభేధాలు రావడంతో న్యాయస్థానం జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిషన్ నియమించింది.

**ఈడీ ఎదుట హాజరయ్యేందుకు సమయం కోరుతున్న అజరుద్దీన్**

ఈ కేసుల్లోనే ఈడీ కూడా రంగంలోకి దిగింది. తెలంగాణ ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుల్లో ఇరవై కోట్ల వరకూ అక్రమ లావాదేవీలు జరిగాయని గుర్తించింది. అయిత అజహారుద్దీన్ ఈడీ ఏదుటకు హాజరయ్యేందుకు తటపటాయిస్తున్నారు. కాంగ్రెస్ రాజకీయల్లో గతంలో యూపీ నుంచి ఓ సారి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. తర్వాత రాజస్థాన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి గెలవలేకపోయారు. ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం దక్కలేదు.

# కేటిఆర్.. మీ నాన్నను ఏం చేశావ్?

**మొదటిపేజీ తరువాయి**

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. కొండా సురేఖ గురువారం గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. కేసీఆర్ బాగుండాలని కోరుకోవాలన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆరేనని కొండా సురేఖ ఆరోపించారు. అతనే సీఎం అనుకుని కేటీఆర్ పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారంటూ మంత్రి మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక్కరోజు మాత్రమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదన్నారు.

**అధికారం పోయిందని పిచ్చిపట్టినట్లుగాకేటీఆర్ వ్యవహరిస్తున్నారన్న కొండా సురేఖ**

అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కు మతిభ్రమించింది. ఏదేదో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. హైడ్రా, మూసీ అంటూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నాడు. మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనే. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపితే ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. సిద్ధిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ నేతలు పనిచేశారని స్పష్టం చేశారు.

**నాగార్జున కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోని కొండా సురేఖ**

కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని కొండా సురేఖ కొద్ది రోజులుగా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ పోస్టులను కేటీఆర్ సమర్థించడంతో కొండా సురేఖ తీవ్ర ఆరోపణలు చేశారు. హీరోయిన్లను వేదించారని సమంత, రకుల్ ప్రీత్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో గగ్గోలు రేగింది. ఫిల్మ్ ఇండ్రీ మొత్తం ఈ అంశంపై స్పందించింది. దీంతో కొండా సురేఖ తన మాటల్ని ఉపసంహరించుకున్నారు. కేవలం సమంతపై చేసిన వ్యాఖ్యల్ని మాత్రమే ఉపసంహరించుకుంటున్నారు. నాగార్జునతో పాటు కేటీఆర్ పై చేసిన ఆరోపణల్ని ఉపసంహరించుకోలేదు. కేటీఆర్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెబుతున్నారు.

# కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి కోర్టులో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. తమ కుటుంబ పరువుకు భంగం వాటిల్లేలా వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదివరకే కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించిన నాగార్జున తాజాగా న్యాయ పోరాటానికి దిగారు. రాజకీయాల కోసం కొందరి వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసుకోవడం సరికాదని నాగార్జున అభిప్రాయపడ్డారు. నాగచైతన్య, సమంత విడాకులు తీసుకోవడానికి నాగార్జున, కేటీఆర్ కారణమంటూ కొండా సురేఖ బుధవారం నాడు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.

**కొండా సురేఖ ఏమన్నారంటే..**

మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ టాలీవుడ్ నటీమణుల జీవితాలతో ఆడుకున్నాడు. టాలీవుడ్ జంట నాగచైతన్య, సమంత విడాకులకు కేటీఆర్ జోక్యమే కారణం. టాలీవుడ్ సెలబ్రిటీలకు కేటీఆర్ డ్రగ్స్ అలవాటు చేశాడు. ఆయన వల్ల హీరోయిన్ల జీవితాలు నాశనమయ్యాయి. ఓ హీరోయిన్ ను కేటీఆర్ కావాలనుకుని టార్చర్ చేశారు. చివరగా అది విడాకులకు వెళ్లింది. ఎన్ కన్వెన్షన్ కోసం నాగార్జునను ఆ విషయంపై డీల్ కు కేటీఆర్ ఒప్పించారు. కేటీఆర్ దారుణచర్యలతో ఆ జంట విడాకులు తీసుకుంది. కొందరు హీరోయిన్లు తొందరగా పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యారు. త్వరలోనే కేటీఆర్ పాపం పండుతుంది. మహిళను, మంత్రిని అని కూడా చూడకుండా కేటీఆర్ నాపై దుష్ప్రచారం చేస్తున్నాడు' అని తీవ్ర ఆరోపణలు చేశారు.

**మంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న టాలీవుడ్ సెలబ్రిటీలు**

కొండా సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున ఫ్యామిలీతో పాటు టాలీవుడ్ సెలబ్రిటీలు, ఇతర రాజకీయ పార్టీల వాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై ఇలాంటి కామెంట్లు చేయడం సరికాదని, ఆడది అయి ఉండి.. మరో మహిళపై దారుణమైన వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే మహిళలపై ఇలాంటి నిందలు వేస్తారని సైతం డిమాండ్లు వస్తున్నాయి. రాహుల్ గాంధీ ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని అమల అక్కినేని కోరారు. రాజకీయంగా ఈ విషయం దుమారం రేపడంతో మంత్రి కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గారు. తాను సమంతను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని, కేటీఆర్ కారణంగా మహిళలు, హీరోయిన్లు వేధింపులకు గురయ్యారని.. ఇంకా ఆయనలో మార్పు రాలేదని పేర్కొన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయంపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు సమంతను ఉద్దేశించి కాదని, కొండా సురేఖ క్షమాపణ చెబుతూ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారని పేర్కొన్నారు. ఇక్కడితో ఈ వివాదానికి స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.



## బతుకమ్మ తల్లి విగ్రహానికి భూమి పూజ

- బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మామిడి కుటుంబం
- హర్షం వ్యక్తం చేసిన అయ్యగారిపల్లి ప్రజలు

**ఇనుగుర్తి, విశాలభారతి:** ఇనుగుర్తి మండలం లోని అయ్యగారిపల్లి గ్రామంలో మామిడి వంశ కుటుంబ సభ్యుల సహకారం తో అయ్యగారి పల్లె గ్రామంలోని స్థానిక కేక్కర్లవాని కుంట సమీపంలో గురువారం నాడు "బతుకమ్మ తల్లి" విగ్రహానికి స్థానిక పూజారి సమక్షంలో మామిడి సోమయ్య చేతుల మీదుగా మామిడి కుటుంబ సభ్యులు, అయ్యగారిపల్లి గ్రామ ప్రజల సమక్షంలో బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటు కు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మామిడి బ్రదర్స్ మాట్లాడుతూ.. సమాజ సేవలో మా వంతు ప్రయత్నం ఎల్లపుడు ఉంటుందని తెలియపర్చారు. అయ్యగారిపల్లి గ్రామ ప్రజల క్షేమం, సంతోషం కోసమే ఈ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు కు ముందుకు వచ్చిన మామిడి వారి కుటుంబంను అయ్యగారిపల్లి ప్రజలు గుర్తించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సోమయ్య, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మాజీ ఎంపీటీసీ మామిడి జనార్ధన్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మామిడి వీరభద్రయ్య, రైతు కోఆర్డినేటర్ మాలోత్ మంగ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా నాయక్, బానోత్ సూర్య నాయక్, మలిశెట్టి శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, మామిడి సారయ్య, మామిడి వీరన్న, బొల్లు కృష్ణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

- రూ 2.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- బాధిత కుటుంబాలకు పరామర్శ



**పినపాక, విశాలభారతి:** దేశాభివృద్ధిలో పల్లెలకు ప్రముఖ పాత్ర పోషిస్తాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 60 లక్షల రూపాయలతో బొమ్మ రాజుపల్లి, పెంటన్నగూడెం, భూపాలపట్నం, చింతల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, సీతారామపురం సిసి రోడ్లను గురువారం ప్రారంభించారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం రాయగూడెం రెండు కోట్ల 20 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండలంలోని బతుకమ్మ పండుగ ముందే సీసీ రోడ్లు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కానుకలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసమే ఉన్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, పినపాక మండల అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, మహిళా కార్యకర్తలు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.




## మెగా కంపెనీ మొండి వైఖరి మానుకోవాలి

- తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్

**అశ్వాపురం, విశాలభారతి:** సీతమ్మ సాగర్ మెగా కంపెనీ మొండి వైఖరి మానుకోని కంపెనీ నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అశ్వాపురం సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ డిమాండ్ చేశారు. గురువారం నాడు సిపిఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సీతారామపురం గ్రామం సీతారామ ప్రాజెక్ట్ నందు గత మూడేళ్లుగా మెగా కంపెనీలో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికులను ఎలాంటి సమాచారం లేకుండా వారిని తొలగించటం దారుణం అన్నారు. అహంకారము అధికారమో,వత్తిడి ఉద్రిక్తతతో కూడిన విధులలైన అనుకువగా చేస్తుపోతున్న కార్మికుల పై ఆధిపత్యం చూపిస్తున్న,సీతారామ ప్రాజెక్ట్ యాజమాన్యం ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని మండి పడ్డారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలి లేదంటే, సీతారాంపురం పంప్ హౌస్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అప్పటికి వినిపించుకోకపోతే, హైదరాబాదులో ఉన్న మెగా కంపెనీ హెడ్ ఆఫీసును పెద్ద ఎత్తున కార్మికులతో ముట్టడిస్తామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, మెగా కంపెనీ బాధితులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నూతనకల్, విశాలభారతి:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తుల నుండి విశేష పూజలు అందుకునేందుకు గురువారం దుర్గామాతలు కొలువుదీరారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉత్సవ కమిటీలు దుర్గామాతను ప్రతిష్ఠించేందుకుగాను మండపాలను,విద్యుత్ దీపాలు, పూలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారు బాల త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. భక్తులు దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలోని శ్రీ మాత ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కరుణశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, బొడ్డుపల్లి ఉదయ్, బత్తిని మనోజ్, కాముని కిరణ్, శ్రావణ్, మహేష్,చింటు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాదితో ఎదగాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


**ఆమనగల్లు, విశాలభారతి :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు యూవత ఆసక్తి కనబర్చడం హర్షణీయమని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గేటు సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ దాబాను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేడిగడ్డ తాండ యువకులు తదితరులు పాల్గొన్నారు

## జమిలి ఎన్నికలు బీజేపీ కుట్ర

- సిపిఐ నేత ధనుంజయ నాయుడు ఘాటు విమర్శ



**పాలకీడు విశాలభారతి:** దేశంలో జమిలి ఎన్నికల నిర్వహించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఘాటుగా విమర్శించారు. గురువారం ఆయన పాలక వీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్లా జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీనుతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాస్తు చట్టవిరుద్ధంగా ఆర్డినెన్స్ ద్వారా పార్లమెంట్ ను రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని ఆయన మండిపడ్డారు. వన్ నేషన్ వన్ రేషన్ వన్ ఓటు వన్ ఎలక్షన్ పేరుతో ప్రధాని మోడీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సిపిఐ ఇతర వామపక్షాలను కలుపుకొని ఉద్యమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న ఆయన మిత్ర పక్షాలు సైతం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, అభివృద్ధి పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎక్స్ప్రెస్ నిర్మాణాలకు సిపిఐ అభ్యంతరం చెప్పడం లేదని అయితే అవి అందరికీ ఉపయోగంగా నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.



## ఊట్కూరులో శరన్నవరాత్రి ఉత్సవాలు

**శాలిగౌరారం, విశాలభారతి:** ఊట్కూరు గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో కలశ స్థాపనతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పురోహితులు పులి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకణ ధారణ, శ్రీ చక్ర కుంకుమార్చన పూజ, భవాని మాల ధారణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత దంపతులు తోనూపునూరి వెంకటేశ్వర్లు, విజయ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీధర నర్సయ్య, రంగు రాములు, శీలం కనకయ్య,రంగు ముత్యంరాజు, వై పురుషోత్తం రెడ్డి, పల్స శ్రీనివాస్,రంగు బిక్షం, రంగు సైదులు, టి శేఖరయ్య, చిత్తలూరి సైదులు, రామకృష్ణ, బాలాజీ, స్వాతి, మమత, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, శ్రీలత, మంగమ్మ సువర్ణ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## జామియా మస్జీద్ ఎన్నికల తేదీ ప్రకటించాలని వినతి

**ఆమనగల్లు, విశాల భారతి :** జామియా మస్జీద్ ఎన్నికల తేదీని ప్రకటించాలని కోరుతూ గురువారం అమనగల్లు ముస్లిం నాయకులు జామియ మస్జీద్ ఇమామ్ అబ్దుల్ వాహేద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ జామియా మస్జీద్ పాత కమిటీ సమయం పూర్తయిన సందర్భంగా నూతన కమిటీ కొరకు ఎన్నికల తేదీని ప్రకటించాలని వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖలీల్, మహ్మద్ అల్తాఫ్, మహ్మద్ మహబూబ్,సయ్యద్ షరీఫ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ ఫారుక్, మహ్మద్ రఫిక్,అబ్దుల్ కలిమ్,యంఏ అజీమ్, మహ్మద్ హనీఫ్, అక్బర్, అప్సర్,యంఏ హాఫిజ్, అసద్, అహ్మద్, అక్బర్, ముసా, ముస్తఫా, జహిర్,యండి జహంగీర్, ఫిర్దోజ్,మహ్మద్ నిరంజన్,ఫర్దిన్, షోయేబ్,సోహెల్, రియాజ్,హాజీ బాబా, షఫీ,తదితరులు పాల్గొన్నారు.

## పెన్న సిమెంట్ కాలుష్యాన్ని నియంత్రించాలి



**పాలకీడు, విశాలభారతి:** దామరచర్ల మండల పరిధిలో ఉన్నటువంటి పెన్నా సిమెంట్ లో గత మూడు నెలల నుంచి 24 గంటలు విపరీతమైన పొగ కాలుష్యం వస్తుందని దానికి వెంటనే ఆపాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కేళవత్ మధు నాయక్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ పెన్నా సిమెంట్ కంపెనీ ఏర్పడి దాదాపు 24 సంవత్సరాలు అవుతున్న కూడా ఎప్పుడూ లేనివిధంగా ఆ సంస్థ నుండి వాయు ద్వారా కాలుష్యం బయటకు వస్తుందని, దీనివల్ల పరిసర ప్రాంతాల పాడిపంటలు సరిగ్గా పండకపోవడం,అదేవిధంగా ప్రజలకు అనేక రకాలైన వ్యాధులకు గురై ఇబ్బంది పడుతున్న పరిస్థితి. దీనికి ఆదాని కంపెనీ వారు కొనుగోలు చేసినట్లు సమాచారం ఉందని వెనువెంటనే కంపెనీ వారిపై విచారణ చేసి కాలుష్యం లేకుండా కృషి చేయాలని, అదేవిధంగా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తున్నారని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.స్థానిక వనరులను వాడుకుని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటియా నాయక్, నాయకులు రామారావు, సైదా నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా మామిడి సైదులు


**శాలిగౌరారం, విశాలభారతి** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన మామిడి సైదులు బహుజన సమాజ్ పార్టీ నలగొండ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. మామిడి సైదులు విద్యార్థి దశ నుండే సమాజానికి తన వంతుగా మంచి చేయాలనే సంకల్పంతో తొమ్మిదవ తరగతిలోనే మదర్ థెరీసా పేరుతో సామాజిక సంస్థని ఏర్పరిచి సునామి బాధితులకు విరాళాలు సేకరించారు.ఇంటర్మీడియట్ దశలో ఎస్ఎఫ్ఐ లో పనిచేస్తూ విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. సమాజాన్ని చైతన్య పరచడానికి డీఎస్పీ ఉద్యమంలో భాగస్వామి అయ్యి 10 సంవత్సరాలు జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని చైతన్య పరుస్తూ వారికోసం ఉద్యమాలు చేశారు.ఈ సందర్భంగా మామిడి సైదులు మాట్లాడుతూ కాన్సిరాం కోరుకున్న రాజ్యాన్ని నిర్మించడం కోసమే ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఎస్ పిలో చేరానని, నమ్మి అధ్యక్షులుగా నియమించినందుకు ప్రభాకర్ కి, బీ ఎస్ పి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



## అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు

- వన్ స్టేట్ – వన్ కార్డు

**ఆమనగల్లు, విశాలభారతి ::** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. వన్ స్టేట్ - వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంత వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గురువారం అమనగల్లు మున్సిపాలిటీలోని విటాయిపల్లి గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వేపత్రాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై,ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోనేందుకు వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తున్నారని, కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చున్నారు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చరని, ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డిఓ అనంతరెడ్డి, తహసీల్దార్ లలిత, మున్సిపల్ కమిషనర్ వసంత, మండల పార్టీ అధ్యక్షులు జగన్, మున్సిపల్ అధ్యక్షులు మానయ్య,కృష్ణ నాయక్, కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, యూత్ కాంగ్రెస్ శ్రీశైలం, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి పర్వతాలు, ఖాదర్,రహీం,నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ చైర్మన్ గా చురుకంటి చంద్రారెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత శంబులింగేశ్వర స్వామి ఆలయ కమిటీని గురువారం ఆలయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా చురుకంటి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గా బత్తిని లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి అంజయ్య, కార్యదర్శిగా కొమిరెల్లి విటల్ రెడ్డి, కార్యదర్శులు ఉప్పుల రాజలింగం, జక్కుల ఉప్పలయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులుగా తీగల గిరిధర్ రెడ్డి,యాస ముత్తారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, అనంతుల వెంకన్న, ఇమ్మిరెడ్డి లింగారెడ్డి, కాప రవి కుమార్,యాస శ్రీనివాసరెడ్డి, బండపల్లి సాగర్, దేవి రెడ్డి నర్సిరెడ్డి లు ఎన్నికయ్యా



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పలు మృతుల కుటుంబాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పాల్వాయి సుధాకర్, పాల్వాయి సోమయ్యల కుటుంబాలకు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన మిర్యాల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహం పై పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తౌణుకునూరి సైదులు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి, నాయకులు కుంట్ల బుచ్చిరెడ్డి, పవన్ రెడ్డి ఎనగందుల సోమయ్య పాల్వాయి పరశురాములు, సూరయ్య, శ్రీను,లింగయ్య,పవన్, మాతంగి రాములు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులు, యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గేటు సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ దాబా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సిఓఓ రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు ఆసక్తి చూపడం మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వం కూడా ఇలాంటి వారికి వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా శిక్షణ ఇచ్చి, నిష్ణతులుగా తయారు చేయించడానికి అవసరమైన సహకారం అందిస్తూ వారు ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేట్లు, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దాబా నిర్వాహకులు మూడవత్ పవన్, ఆర్ రమేష్ , ఆర్ కుమార్ లను ఆయన అభినందించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి తండా నాయకులు హర్యా, రాగ్యా, తావుర్య, జ్యోతి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కల్వకుర్తి, విశాల భారతి** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అమ్మవారు గజలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది. ఉదయం అమ్మవారి సుప్రభాతంతో ప్రారంభమై అభిషేకం, ప్రత్యేకమైన అలంకరణతో అమ్మవారిని అలంకరించడం జరిగింది. అనంతరం గోమాత సేవలు, కలశ స్థాపన, అఖండ దీపారాధన, దంపతులచే సాముహిక కుంకుమార్చనలు చేయడం జరిగింది. దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతలందరికీ నైవేద్య సమర్పణ, మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



## కుల సంఘాలకు కాంగ్రెస్ పెద్దపీట

- కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, విశాల భారతి** కుల సంఘాలకు కాంగ్రెస్ పాలనలోనే ఆత్మగౌరవం దక్కిందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని 24 కుల సంఘాల భవనాలకు కాంపౌండ్ వాల్, సిసి రోడ్, పనులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి (ఎస్ డి ఎఫ్ ) స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద పట్టణంలోని 24 కుల సంఘాలకు వివిధ పనుల అభివృద్ధి కోసం 107 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న పనుల కోసం ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ కు రూ.5 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇంద్రానగర్ కు రూ.5 లక్షలు, మందుల సంఘం భవనానికి రూ. 4 లక్షలు, బుడగ జంగాల కమ్యూనిటీ భవనానికి రూ.4 లక్షలు, యాదవ సంఘానికి రూ. 5 లక్షలు, క్రిస్టియన్ కమ్యూనిటీ కాంపౌండ్ వాల్ కోసం రూ. 5 లక్షలు, ఎస్టి కమ్యూనిటీ కి 5 లక్షలు, భగీరథ కమ్యూనిటీకి రూ.5 లక్షలు, మేదర సంఘానికి రూ 5 లక్షలు, రజక సంఘానికి రూ.5 లక్షలు, శాలివాహన సంఘానికి రూ 5 లక్షలు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శానిటేషన్ పనులకు రూ.5 లక్షలు, పద్మశాలి కమ్యూనిటీకి రూ. 5 లక్షలు, హమాలి సంఘానికి రూ.4 లక్షలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.5 లక్షలు, బీసీ కమ్యూనిటీ భవనానికి రూ.5 లక్షలు, కురువ సంఘానికి రూ.5 లక్షలు, గాంధీనగర్ హమాలి భవనానికి రూ.2 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, యాదవ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, సంజాపూర్ బస్ స్టేలర్ కు రూ.5 లక్షలు, జెపి నగర్ ఎస్టి కమ్యూనిటీ భవనానికి రూ .5 లక్షలు, భగత్ సింగ్ తండా నుంచి రామ్ నగర్ తండా వరకు రోడ్డు పనుల కోసం 10 లక్షలు, చొప్పున 107 లక్షలు నిధుల సంబంధించి ప్రొసీడింగ్ కాఫీలను ఆయా సంఘుల నాయకులకు అందజేశారు.

## ఘనంగా కాసం ఫ్యాషన్ మాల్ ప్రారంభం



**తొర్రూరు, విశాలభారతి:** కాసం ఫ్యాషన్స్ మాల్ 13వ స్టోర్ ను సినీ నటి ప్రియాంక మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసం ఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు.ఈ స్టోర్ ను తొర్రూరు లో ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రియాంక మోహన్ మాల్ లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంత తిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ కాసం ఫ్యాషన్స్ లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 4 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్లలో 13 స్టోర్స్ ప్రారంభించాం అని అన్నారు. ఈవారంలోనర్సంపేట, వనపర్తిలలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాం అని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, యాంసాని ప్రవీణ్ పాల్గొన్నారు. తొలుత సినీనటి ప్రియాంకమోహన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు.




## మణుగూరులో డిజిటల్ కార్డు సర్వే

- ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే గురువారం మణుగూరు మండలం భగత్ సింగ్ నగర్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్డీసీ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సంబంధించిన సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కార్డు ప్రతి కుటుంబం పొందాలి అని రేషన్ కార్డు ఉన్న వాళ్లు లేనివాళ్లు సర్వే అధికారులు మీ పూర్తి వివరాలు తెలియచేయాలనీ గురువారం నుంచి ప్రతి ఇంటికి, ప్రతి వీధికి అధికారులు వస్తారు అని తెలిపారు. వారికీ మీ కుటుంబ వివరాలు పూర్తి స్థాయిలో మీరు చెప్పి అధికారులు అడిగిన వాటికి సమాధానం చెప్పాలని కొత్త కుటుంబాలు పాత కుటుంబంగా ఆ కుటుంబంలో ఇద్దరు కొడుకులు పెళ్లి అయితే వేరే కుటుంబంగా మీ ఇష్టప్రకారమే అధికారులు కూడా సర్వ్ చేస్తారని అన్నారు. కాబట్టి ఈ డిజిటల్ సర్వేని దీన్ని ప్రతి కుటుంబము ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇది ఎంతో ప్రతిష్టాత్మకంగా అందరు కూడా తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో మిస్ కాకుండా పూర్తి వివరాలు తెలియ జేయాలనీ కుటుంబంలో సంక్షేమ పథకాలు పొందాలన్న, మరి బ్యాంకులో ఇవ్వాలన్న డిజిటల్ కార్డు అన్నిటికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పడకేసిన పారిశుధ్యం

- దుర్వాసన, ఈగలు, దోమలతో ప్రజలు అవస్థలు
- గ్రామానికి రాని ప్రత్యేక అధికారి



**సైదాపూర్ విశాల భారతి** మురికి కాలువల దుర్గంధం వాసనకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దానికి తోడు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేక అధికారులు ఎప్పుడు గ్రామాల్లో విధులకు హాజరవుతున్నారో అడిగే దిక్కే లేకుండా పోయింది. పంచాయతీ కార్యదర్శులకు సమస్యలు చెప్పుకున్నా అవి పరిష్కారం కాకపోవడంతో కార్యదర్శులకు చెప్పుకోవడం ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు. కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండల వ్యాప్తంగా కొన్ని గ్రామపంచాయతీ లలో మురికి కాలువల వ్యర్థాలను తీసి రోడ్లపై వేయడంతో దుర్వాసన,దోమలు ఈగల ప్రభావం వలన డెంగ్యూ ,టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బందిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్ళడం లేదు ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి, దోమల మందులు పిచికారీ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.



## ఎంపీ నిధులతో విద్యుత్ దీపాలు కేటాయింపు

- గ్రామపంచాయతీకి 28 వీధి దీపాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి తన ఎంపీ నిధులతో యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామపంచాయతీకి 28 విద్యుత్ విధి దీపాలు కేటాయించారు. ఈ సందర్భంగా గురువారం విద్యుత్ అధికారులు గ్రామంలో అక్కడక్కడ విద్యుత్ బల్బులు అమర్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూడెడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ దీపాలు గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. రాత్రి వేళలలో ఎంతగానో ఈ విద్యుత్ కాంతులు ఉపయోగపడతాయని అన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటునకు విశేష కృషి చేసిన యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , మాజీ వైస్ ఎంపీపీ కే. శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నెర్ర భాష , నెర్ర శ్రీశైలం , సామ రాములు , మహమ్మద్ షాహిద్, బర్ల శ్రీశైలం , శివ , మధుకర్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమం పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆదిభట్ల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో కార్యక్రమం నిర్వహించారనీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి , చైర్మన్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ .. అధికారులు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడమే కాక మార్పులు, చేర్పులు ఉంటే నమోదు చేయనున్నారన్నారు. కుటుంబ సభ్యులందరూ అనుమతిస్తేనే కార్డు కోసం ఫొటో తీసుకుంటారని తెలిపారు. కాలనీలో తిరుగుతూ ప్రజల నుండి వినతులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**తుర్కయంజాల్,విశాలభారతి:** నాణ్యమైన వైద్య సేవలు అందక రాష్ట్రంలో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా పరిష్కరించాలని అఖిలభారత యువజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ పథకం ప్రస్తుతం నీరుగారిపోయిందని శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పేరు వింటేనే ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రథమ చికిత్స కూడా చేయడం లేదన్నారు. గ్రామాల నుంచి నగరానికి వైద్యం కోసం వస్తున్న పేదలు దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విధంగా పోలీసులకు కూడా ఆరోగ్య భద్రత కరువైందని విస్మయం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో ఏర్పడ్డ రేవంత్ సర్కార్ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించే విధంగా కృషి చేయాలని శివకుమార్ సూచించారు.



## లక్ష్మీ మెగాటౌన్‌షిప్‌ను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని లక్ష్మిమెగా టౌన్‌షిప్ కాలనీనీ నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని కాలనీ నూతన కార్యవర్గం పేర్కొంది. కాలనీ నూతన అధ్యక్షుడిగా నక్కనబోయిన ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా మెండే కొండల్, కార్యదర్శిగా పెద్దపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా ఎస్. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా టి. శివ శంకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రాజకీయ నాయకులు, అధికారుల సహకారంతో కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం పనిచేస్తుందన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎన్ రెడ్డి, బాబురావు, సందీప్ రెడ్డి, నరేందర్ రావు, ప్రభాకర్ రెడ్డి, జంగయ్య యాదవ్, గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఆమనగల్లు, విశాలభారతి ::** దసరా పండుగను పురస్కరించుకొని అమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి వాసవి మాత అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉదయం నుండి ప్రాతఃకాల పూజలు, అభిషేకం, దంపతులచే సాముహిక కుంకుమార్చనలు, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి, భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వీర బొమ్మ రామ్మోహన్, బిక్కుమాండ్ల రమేష్ వాసవి, నరసింహ సుజాత, పూజారులు సీనయ్య శర్మ, దినేష్ శర్మ, శ్రీనివాస్,అర్థం లక్ష్మయ్య, కొరివి రమేష్,తేజ, మణికంఠ, సిద్దు నటరాజ్ యాదయ్య, సామల వెంకటేష్ పెండ్యాల, నాగరాజు, కండె లింగయ్య, సుమన్, నరసింహ, మండెం, చంద్రశేఖర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ కన్వీనర్ గా ఆనంద్

- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**చిగురుమామిడి, విశాల భారతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్,ఆర్టిఐ డిపార్ట్మెంట్ కన్వీనర్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన యువ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని ఆనంద్ ను నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గురువారం ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా బోయిని ఆనంద్ మాట్లాడుతూ కన్వీనర్ గా నియమించిన పొన్నం అశోక్ గౌడ్ కు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆనంద్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడంలో తన వంతు కృషి చేస్తానని ఆనంద్ వివరించారు. ఆనంద్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## భద్రకాళి శరన్నవరాత్రి మహోత్సవాలు

**భీమదేవరపల్లి విశాల భారతి** కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ముఖ్య అర్చకుడు రాంబాబు తెలిపారు. ప్రతిరోజు ప్రాతఃకాల పూజలు, ఆర్చనలు, వివిధ క్రమాలలో అమ్మవారిని అలంకరించి విశేష సేవలు జరిపిస్తున్నారు. అమ్మవారిని అలంకరణలో భాగంగా గురువారం బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకుడు రాంబాబు మాట్లాడుతూ గురువారం నుంచి 12న శనివారం వరకు జరుగనున్నాయి. అమ్మవారికి వివిధ ఆలంకారణలో పూజలు నిర్వహించనున్నారు. 3న బాలాత్రిపుర సుందరిదేవీగా 4న అన్నపూర్ణాదేవి. 5న గాయత్రిదేవి. 6న మహాలక్ష్మిదేవి, 7న శ్రీలలితా మహాత్రి పురసుందరి, 8న శ్రీభవానీ దేవి, 8న శ్రీమహా సరస్వతిదేవి 10న శ్రీరుద్దాదేవి, 11న శ్రీమహిసురమర్ధిని, 12న శ్రీరాజరాజేశ్వరీదేవి, విజయదశమి, శమీపుత్ర పూజలు జరుగుతాయి అని అన్నారు. ఆలయ ఈవో కిషన్ రావు ఉప ప్రధాన అర్చకులు రాజయ్య అర్చకులు శ్రీకాంత్ రమేష్ వీరభద్రయ్య వినయ్ శర్మ శరత్ చంద్ర శివకుమార్ శ్రావణ్ భక్తులు పాల్గొన్నారు.



## కడారి ఐలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్..

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కడారి అంజయ్య నానమ్మ కడారి ఐలమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకొని పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గురువారం వారి ఇంటికి వెళ్లి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందజేసారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల వెంకన్న,నాయకులు తీగల కృష్ణ,తీగల భాస్కర్,దయ్యాల వెంకటేష్,కోనేటి వెంకన్న,బూరుగు మల్లయ్య,బట్ట అబ్బయ్య,కోనేటి పెద్ద సోమయ్య,గొడిశాల సోమయ్య,తీగల అంజయ్య,వంగాల వీరయ్య,రామగిరి పరుశరాములు,బట్ట సోమయ్య,కడారి శేఖర్, తదితరులున్నారు.



## మిత్రునికి అండగా నిలిచిన తోటి విద్యార్థులు

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం, మన్ పహాడ్ గ్రామానికి చెందిన మామిండ్ల రాము తండ్రి మామిండ్ల ముత్తయ్య అనారోగ్యంతో మరణించగా రాము పదవ తరగతి తోటి మిత్రులు గురువారం వారి ఇంటికి వెళ్ళి ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మిత్రుడు రాముకు 30,000 రూపాయలను ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇందులో చింత రవి, మారేపెళ్ళి మురళీ,మహమ్మద్ ఖాజానసీరోద్దీన్,పులిపంపుల సురేష్,వేల్పుల ఎల్లేష్,జక్కి నరేష్ తదితరులున్నారు.



## రేపు బిఆర్ఎస్ రైతు ధర్నాను విజయవంతం చేయాలి

- తీగల దయాకర్ గౌడ్

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడుతూ రేపు తొర్రుర్ పట్టణ కేంద్రంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని,రైతులకు ఎలాంటి నిబంధనలు సాకుగా చూపిచవద్దు అని రైతులకు న్యాయం చేయాలని,రేపు తలపెట్టిన రైతు ధర్నాకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్ఎల్ఎ తన్నీరు హరీష్ రావు ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతున్న సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ MPP కొల్లూరి సోమయ్య,సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి ,ఇనుముల రంగయ్య,గోడిశాల భిక్ష పతి,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్,చింత నరేందర్,కునుసోత్ మధుకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.




## ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్ట ఎల్లయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకొని పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గురువారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 3000 ఆర్థిక సాయం అందజేసారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల వెంకన్న, నాయకులు తీగల కృష్ణ,తీగల భాస్కర్,దయ్యాల వెంకటేష్,కోనేటి వెంకన్న,బూరుగు మల్లయ్య,బట్ట అబ్బయ్య,కోనేటి పెద్ద సోమయ్య,గొడిశాల సోమయ్య,తీగల అంజయ్య,వంగాల వీరయ్య,రామగిరి పరుశరాములు ,బట్ట సోమయ్య,కడారి శేఖర్,చీకటి యాకన్న,వంగాల మల్లయ్య,బట్ట సందీప్,కొమ్ము కొండయ్య,మండల సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## ప్రజా ఆలోచనా వేదిక "ఉగోరా అవార్డ్"

**కూకట్ పల్లి, విశాలభారతి:**సమాజానికి సేవలు అందిస్తున్న సామాజిక స్పృహ గల మేధావికి 20 వేల రూపాయల నగదు అవార్డు ఇవ్వనున్నట్లు ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటవ తేదీన ప్రజా ఆలోచనా వేదిక కమిటీ ఏ రంగాలలో వారి నైనా ఎన్నిక చేసిన సామాజిక స్పృహ గలిగి సుపరిపాలన కోసం ,న్యాయపరిపాలన కోసం, ధర్మ పరిపాలన కోసం ప్రజల కోసం కృషి చేసిన వారికి ఈ "ఉగోరా అవార్డ్" చేత గౌరవించబడును. ప్రజా ఆలోచనా వేదిక "ఉగోరా అవార్డ్" ఎన్నిక కమిటీ సభ్యులుగా మాజీ కేంద్ర సమాచార కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ మాడభూషి శ్రీధర్ (శ్రీధరాచార్యులు), మాజీ ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ వ్యవహరిస్తారని తెలిపారు.



మరిన్ని వివరాలు "ఉగోరా అవార్డ్" ను గురించి విద్య వెంకట్ త్వరలోనే ప్రకటిస్తారని పేర్కొన్నారు.







# రెండు నల్లాలు.మూడు బిల్లులు

- పైపులైను కనెక్షన్లలో మాయాజాలం.
- రికార్డుల నిర్వహణలోనూ అవకతవకలు.
- జిపి సిబ్బంది చేతివాటం.
- గ్రామస్తులకు శఠగోపం.
- ముక్కుపిండీ బిల్లుల వసూళ్లు.
- పనుల కోసం పంచాయతీ ఆఫీస్ కి వెళ్తే గ్రామస్తులపై రుసురుస.
- కాలనీల్లో లోపించిన పారిశుధ్యం.
- నిండిన డ్రైనేజీలు.
- డ్రైడే లేదు. ఫ్రైడే లేదు.
- అంటీ ముట్టనట్లు పంచాయతీ కార్యదర్శి రాజీవ్.
- ఇది సోమారం పంచాయతీ కార్యాలయ దుస్థితి.

**సైదాపూర్, విశాలభారతి:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామపంచాయతీలో దొకి ఐలయ్య మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా పంచాయతీ కార్యదర్శి రాజీవ్ ఇంటి పన్ను నల్ల పనులు ఇతర ఖర్చులు ఇస్తేనే మ్యారేజ్ సర్టిఫికెట్ ఇస్తానని డిమాండ్ చేస్తు ఇబ్బంది పెడుతున్నాడని, అలాగే రెండు నల్ల కలెక్షన్లు ఉండగా మూడు కనెక్షన్లకు డబ్బులు వసూలు చేస్తున్నాడని ఫిర్యాదు దారుడు ఐలయ్య చెప్తున్నాడు. స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధుల పాలన ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్లకు పాలన పగ్గాలు అప్పగించడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిల కాల పరిమితి మూయడంతో మండల స్థాయి అధికారులను గ్రామాలకు జిల్లాస్థాయి ఆఫీసర్లకు మండలాలకు స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. పేరుకు ఆఫీసర్లు బాధ్యతలు తీసుకున్నారు తప్ప గ్రామాల్లో సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఫాగింగ్ చేయకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లించకపోవడం వాన నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోకపోవడంతో విశ్వజిరాలు వేగంగా వాపిస్తున్నాయి. గ్రామంలో ఎక్కడెక్కడ చెత్తాచెదరంతో దర్శనమిస్తున్నాయి ఇళ్ల మధ్యలో మురుగు గుంతలు ఖాళీ ప్రదేశాలలో అడవిని తలపించే గురిచెట్టు కనిపిస్తున్నాయి. స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయలేదని జురాఫీడితులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ఇంటికి ఇద్దరు ముగ్గురు పైగా జ్వరంతో పాటు ఒళ్ళు నొప్పులు ఒంటిపై దద్దుర్లు కీళ్లు నొప్పులతో ఇబ్బందులు పడుతున్న అధికారులు కనీసం పారిశుద్ధంపై దృష్టి పెట్టడం లేదని వాపోతున్నారు.



## డీజే ఆపరేటర్లతో సమావేశం

**ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐ నవీన్, ఎస్సై**

**బాల్కొండ,విశాలభారతి** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భీమ్‌గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్లో భీమ్‌గల్ సర్కిల్ పరిధిలోని భీమ్‌గల్,ఏర్గట్ల,కమ్మర్ పల్లి,మోర్తాడ్ మండలాలకు చెందిన డీజే ఆపరేటర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని భీమ్‌గల్ సిఐ నవీన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న వివిధ చట్ట బద్ధమైన నిబంధనలను ఉల్లంఘిస్తూ కొందరు బహిరంగ ప్రదేశాల్లో డీజేతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి అటువంటి పరికరాలను ఉపయోగించడం వల్ల సామాన్య ప్రజలకు అసౌకర్యం,ఆటంకాలు,విసుగు,చికాకు,మానవ ఆరోగ్యం,మానసిక శ్రేయస్సుపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుందని అన్నారు. సమీప పరిధిలోని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ నుండి లైసెన్స్, వ్రాతపూర్వక అనుమతి పొందకుండా సౌండ్ సిస్టమ్ ఉపయోగించడం నిషేధమన్నారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు సౌండ్ సిస్టం వినియోగాన్ని నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి,భీమ్‌గల్ సిఐ నవీన్, ఎస్సైలు మహేష్,రాము,అనిల్ రెడ్డి, విక్రం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి**

**సూర్యాపేట, విశాల భారతి** కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. అక్టోబర్ 2 నుండి 5 వరకు జరుగుతున్న కెవిపిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని న్యూ ఫైర్ స్టేషన్ దగ్గర కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల అసమానతలు కుల అంతరాలు లేని సమాజ స్థాపన కోసం అందరూ కలిసి రావాలని అన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగ స్ఫూర్తి కి విగాథం కలిగే విధంగా వ్యవహరిస్తూ కులాల మధ్య మతాల మధ్య కొట్లాట పెడుతున్నారని విమర్శించారు. ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనే లక్ష్యంగా ఏర్పడిన కెవిపిఎస్ 26 సంవత్సరాలుగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం కుల అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదన్, భరత్ తేజ, గోపి,మల్లేష్,చరణ్, మహేష్, లింగయ్య పాల్గొన్నారు.

## గ్రామ వాటర్ మెన్‌లకు మండల పరిషత్‌లో శిక్షణ శిబిరం

**చింతపల్లి విశాల భారతి** గ్రామాలలో ప్రజల నీటి అవసరల కోసం ఒక వ్యవస్థ మిషన్ భగీరథ. చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 9:30 గంటలకు బ్యాచ్ నెంబర్ 6 లోని 40 గ్రామపంచాయతీలకు సంబంధించిన మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఎంపీడీవోతో పాటు మిషన్ భగీరథ ఏఈ, డీఈఈ సమక్షంలో చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. చింతపల్లి మండలం నుండి 20 మంది,మర్రిగూడ మండలం నుంచి 20 మంది మొత్తం 40 మందికి మంచినీటి సరఫరా పై గురువారం శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ నుండి డిపిఓ కార్యాలయం నుండి ఎన్నిక చేయబడ్డ ఒక మల్టీ వర్కర్, వాటర్ మెన్ తీసుకొని గ్రామ మంచినీటి సరఫరాలో భాగాలైన చేతి పంపుల రిపేర్, సింగల్ ఫేస్, 3 ఫేస్ మోటార్లు, రిపేర్ పైప్ లైన్ లీకేజీ రిపేరు, ట్యాంక్ శుభ్రపరిచే విధానం,



క్లోరినేషన్, చేసే విధానం పరీక్షలు చేయుట, రిజిస్టర్ లో వివరాలు నమోదు తదితర అంశాలపై శిక్ష తరగతులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మిషన్ భగీరథ సబ్ డివిజన్ దేవరకొండ డివైఇఇ కె నరేష్, ఎంపీడీవో సుజాత, మర్రిగూడ మిషన్ భగీరథ ఏఈ జి.వెంకటేశ్వర్లు, చింతపల్లి మహిని మిషన్ భగీరథ ఏఈ బి.శేఖర్, చింతపల్లి మిషన్ భగీరథ ఏఈ (గ్రిడ్) కె. లింగం తదితరులు పాల్గొన్నారు.





## సూర్యాపేట ఆరె కటిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా జమల్ పురి పండరినాథ్
- ప్రధానకార్యదర్శిగా జమల్ పురి రవీందర్

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట ఆరె కటిక సంఘం(మాంస దుకాణం దారుల సంక్షేమ సంఘం రిజిస్టేషన్ నెంబర్ 4332/92) నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలిభవనంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులుగా జమల్ పురి పండరినాథ్, ప్రధాన కార్యదర్శిగా జమల్ పురి రవీందర్, గౌరవ అధ్యక్షులుగా కామ్లేకర్ శంకర్ లాల్, జమల్ పురి సజన్ లాల్, ఉపాధ్యక్షులుగా కె విఠల్, కోశాధికారిగా సురేష్, సహాయ కార్యదర్శిగా కె రఘుమోహన్, కార్యవర్గ సభ్యులుగా జమల్ పురి రాజేష్, విజయ్, సంతోష్, శివ, శేఖర్, టి శ్రీనివాస్, మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జమల్ పురి పండరినాథ్ మాట్లాడుతూ ఆరె కటికల మాంసం దుకాణదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్, రామచందర్, బాబి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాల రైతులకు రూ.11కోట్ల 57 లక్షల బోనస్

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ముల్కనూరు మహిళ సహకార పాల డైయిరిలో 203 గ్రామాల, 17612 పాల ఉత్పత్తి దారులకు 11 కోట్ల 57 లక్షల రూపాయల బోనస్ పాల ఉత్పత్తి దారుల బ్యాంకు అకౌంట్లో జమ చేసినట్లు డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.





## బోడుప్పల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు ఇవ్వండి

- సిఎం రేవంత్ రెడ్డికి బోడుప్పల్ మేయర్ వినతి.

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. ఈ మేరకు గురువారం నాడు ముఖ్యమంత్రి నివాసంలో శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిలతో కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కావాల్సిన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రధాన సమస్యలైన ఎస్ఎన్డిపీ ప్రాజెక్టును పూర్తి చేసి ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దళితులకు చెందిన అసైండ్ భూములకు పరిష్కారం చూపి వారికి న్యాయం చేసేలా చొరవ చూపాలని కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా బోడుప్పల్ పది వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపి అక్కడి ప్రజలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

## పార్టీ అభివృద్ధి కోసం కృషి

- జిల్లా కార్యదర్శి యం. శ్యాంసుందర్..

**సికింద్రాబాద్ , విశాలభారతి :** కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ మరియు జిల్లా జనరల్ సెక్రటరీ మేకుల సారంగపాణి ఆశీర్వాదంతో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు శ్యామ్ సుందర్ కు నియామక పత్రము అందుకున్నారు.ఇచ్చిన బాధ్యతను పార్టీ అభివృద్ధి కొరకై పార్టీ కార్యకర్తల కోసం



పనిచేస్తానని అన్నారు. పలువురు శ్యామ్ సుందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# 5న విజయవాడలో 'మట్కా' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన సెకండ్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు. మట్కా పవర్ ప్యాక్డ్ టీజర్ అక్టోబర్ 5న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ విజయవాడ ఓల్డ్ థియేటర్ రాజ్ యువరాజ్ లో జరగనుంది. వరుణ్ తేజ్ కెరీర్ లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతున్న 'మట్కా'లో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు ఎ.కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫర్. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. షూటింగ్ చివరి దశలో ఉన్న మట్కా నవంబర్ 14న విడుదల కానుంది.



# "కలి" ప్రేక్షకులు తప్పకుండా విజయాన్ని అందిస్తారు

**మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్**

ప్రీ రిలీజ్ ఈవెంట్ లోయంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా "కలి". ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో "రుద్ర క్రియేషన్స్" సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత లీలా గౌతమ్ వర్మ మాట్లాడుతూ - ఈ రోజు మా "కలి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన వరుణ్ గారికి, అల్లరి నరేష్ గారికి, ప్రియదర్శి, బలగం వేణు గారికి, ఆకాష్ అన్నకు మిగతా గెస్ట్ లు అందరికీ థ్యాంక్స్. మా మూవీ టీజర్ రిలీజ్ చేసి సపోర్ట్ అందించిన నాగ్ అశ్విన్ గారికి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రభాస్ అన్నయ్యకు, ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రశాంత్ వర్మకు థ్యాంక్స్. మా "కలి" సినిమా ఈ నెల 4వ తేదీన థియేటర్స్ లోకి వస్తోంది. మీరంతా చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు. దర్శకుడు శివ శేషు మాట్లాడుతూ - "కలి" సినిమాలో ప్రిన్స్, నరేష్ నటన మీ అందరినీ ఆకట్టుకుంటుంది. మనం పడితే ఆ బాధ మనకు తెలుస్తుంది. మనం తిరిగి నిలబడి ఎదిగితే అది పదిమందికి తెలుస్తుంది. "కలి" సినిమా కాన్సెప్ట్ ఇదే. చిత్రీకరణలో మా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. వారందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. మా బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వడానికి ప్రయత్నించాం. మీరు మా ప్రయత్నాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు. మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ - "కలి" సినిమా ఈవెంట్ కు హాజరవడం సంతోషంగా ఉంది. ఈ రోజు నాతో పాటు నరేష్ అన్న, ప్రియదర్శి, ఆకాష్ వీళ్లంతా ఈవెంట్ కు వచ్చారు. ప్రిన్స్ నాకు క్లోజ్ ఫ్రెండ్. డెడికేషన్ ఉన్న నటుడు. హీరోగా చేస్తూనే మంచి రోల్స్ వస్తే డీజే టిల్లు, స్కంధ లాంటి మూవీస్ లో సపోర్టింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నాడు. అలాంటి క్యారెక్టర్స్ తో ప్రిన్స్ కు మంచి గుర్తింపు వచ్చింది. నా మూవీస్ లో కూడా ప్రిన్స్ నటించాడు. ప్రిన్స్ ఈ సినిమా గురించి నాకు చాలా ఎగ్జైటింగ్ గా చెప్పాడు. మంచి కంటెంట్ ఉంటే తెలుగు ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. "కలి" సినిమాకు కూడా మన ఆడియెన్స్ సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నా. ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ, డైరెక్టర్ శివ శేషు, హీరోయిన్ నేహా మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

# 25న విడుదల 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్ ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్థన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి' అన్నారు.





# ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టండి యానిమల్ భామ

'యానిమల్' చిత్రంతో ఓవర్‌నైట్‌లో స్టార్‌డమ్‌ను సంపాదించుకుంది కథానాయిక త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె ఓ వివాదంలో చిక్కుకుంది. వివరాల్లోకి వెళితే..ఇటీవల జైపూర్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు ఓ సదస్సును నిర్వహించారు. దీనికి పలువురు బాలీవుడ్ స్టార్స్‌ను కూడా ఆహ్వానించారు. వారిలో త్రిప్తి డిమ్రి కూడా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్వాహకులు ఆమెకు ఐదు లక్షల రూపాయలను అందించారని తెలిసింది. అయితే తన తాజా చిత్రం 'విక్కీ విద్య కా వోవాలా వీడియో' ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్ల త్రిప్తి డిమ్రి మహిళా పారిశ్రామికవేత్తల సదస్సుకు హాజరుకాలేక పోయింది. దీంతో నిర్వాహకులు ఆమె వ్యహహార శైలిని తప్పబడుతూ, ఈవెంట్‌లో ఏర్పాటు చేసిన ఆమె పోస్టర్లను ధ్వంసం చేశారు. ఈ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వ్యవహారంపై త్రిప్తి డిమ్రి వ్యక్తిగత టీమ్ స్పష్టత నిచ్చింది. జైపూర్ ఈవెంట్‌లో పాల్గొనడానికి త్రిప్తి డబ్బులు తీసుకుందనే వార్తలు పూర్తి అవాస్తవమని, సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్లే అక్కడకు వెళ్లలేకపోయిందని వివరణ ఇచ్చారు. 'వృత్తిపరంగా త్రిప్తి చాలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. ప్రైవేట్ ఈవెంట్స్‌కు కూడా ఆమె డబ్బులు తీసుకోదు. దయచేసి ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టండి' అని ఆమె టీమ్ స్పష్టం చేసింది.

# ఆగస్టు 15, 2025న 'ది ఢిల్లీ ఫైల్స్'



సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది తాష్కెంట్ ఫైల్స్, ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ వంటి అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించిన తర్వాత, మరొక సంచలనమైన ప్రాజెక్ట్ 'ది ఢిల్లీ ఫైల్స్' కోసం పాన్ ఇండియా ప్రొడ్యూసర్ అభిషేక్ అగర్వాల్‌తో మరోసారి చేతులు కలిపారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు, బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న 'ది కాశ్మీర్ ఫైల్స్' తో పాటు జాతీయ అవార్డు గెలుచుకున్న కార్తికేయ 2, విమర్శకుల ప్రశంసలు పొందిన గూఢచారి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ తన బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ది ఢిల్లీ ఫైల్స్' అనౌన్స్ మెంట్ నుంచి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. తాజాగా మేకర్స్ రెండు పార్ట్స్ గా రూపొందుతున్న ఢిల్లీ ఫైల్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ది ఢిల్లీ ఫైల్స్ ది బెంగాల్ చాప్టర్ 15 ఆగస్టు 2025న విడుదలవుతుందని వివేక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో, వివేక్ రంజన్ అగ్నిహోత్రి విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఢిల్లీ ఫైల్స్ ది బెంగాల్ చాప్టర్ ఇంట్రస్టింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. "మార్క్ యువర్ క్యాలెండర్. ఆగస్టు 15, 2025. సంవత్సరాల రిసెర్చ్ తర్వాత, #TheDelhiFiles పవర్ ఫుల్ కథ. చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని ప్రజెంట్ చేస్తూ బెంగాల్ చాప్టర్ రెండు భాగాలలో మొదటిది మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము. #RightToLife." అని ట్వీట్ చేశారు. వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన సినిమా కోసం సమగ్రమైన సమాచారాన్ని సేకరించడానికి కేరళ నుండి కోల్‌కతా, ఢిల్లీ వరకు చాలా దూరం ప్రయాణించి విస్తృత పరిశోధనలు చేశారు. అతను తన చిత్రానికి వెన్నెముకగా నిలిచే చారిత్రక సంఘటనలకు సంబంధించిన 100 పుస్తకాలు 200 కంటే ఎక్కువ కథనాలను చదివి సమాచారాన్ని సేకరించారు. అతను, టీం పరిశోధన కోసం 20 రాష్ట్రాలలో పర్యటించారు, 7000+ రిసెర్చ్ పేజీలు, 1000 పైన ఆర్కైవ్ చేసిన కథనాలను అధ్యయనం చేశారు.



# 'జనక అయితే గనక' అందరినీ అలరించే వినోదాత్మక చిత్రంగా నిలుస్తుంది

**నిర్మాత దిల్ రాజు**

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా 'జనక అయితే గనక' అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్‌లు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. రీసెంట్‌గా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. గురువారం నాడు ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో.. దిల్ రాజు మాట్లాడుతూ.. 'ఇప్పటికే మా సినిమాను చాలా మందికి షో వేశాం. ఆ రియాక్షన్సే ఇప్పుడు మీడియాకు చూపించాను. త్వరలోనే మీడియాకి కూడా షో వేస్తాను. మీడియా ముందుగా షో వేయాలంటే కాస్త భయంగానే ఉంటుంది. కానీ మంచి సినిమాను తీశాం కాబట్టి.. మీడియాకు ముందుగానే షో వేస్తాను. సినిమా హిట్ అయితే అందరికీ సంతోషంగా ఉంటుంది. అక్టోబర్ 6న విజయవాడలో పబ్లిక్ షో వేస్తున్నాం. 8వ తేదీని తిరుపతిలో షో వేస్తున్నాం. హ్యాపీ డేస్, శతమానం భవతి చిత్రాలు ఓవర్సీస్‌లో ముందుగా రిలీజ్ చేశాను. ఆ సెంటిమెంట్‌తోనే ఇప్పుడు కూడా ఈ మూవీని ముందుగా అంటే అక్టోబర్ 10న ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తున్నాను. 11న ఇక్కడ ప్రీమియర్లు వేసి.. 12న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నాం. నాన్ థియేట్రికల్ బిజినెస్ పూర్తయింది. డిజిటల్, హిందీ డబ్బింగ్, ఓటీటీ ఇలా అన్నీ కూడా పూర్తయ్యాయి. మా సినిమా పూర్తి వినోదాత్మకంగా సాగుతుంది. అందరినీ అలరించేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ.. 'దిల్ రాజు, హర్షిత్ గారికి, సుహాస్ గారికి థాంక్స్. మా టీజర్‌ను లాంచ్ చేసిన ప్రభాస్ గారికి థాంక్స్. నా ఫేవరేట్ నా పెళ్లాం పాట బాగా వైరల్ అయింది. సుమ, రాజీవ్ కనకాల, ఆట సందీప్ రీల్స్ చేశాక మరింత వైరల్ అయింది. సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.




# ఘనంగా "వీక్షణం" టీజర్

రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "వీక్షణం". ఈ చిత్రాన్ని పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి. పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మిస్తున్నారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "వీక్షణం" సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా చిత్ర టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత పి.పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ మా వీక్షణం సినిమా టీజర్ లాంచ్ కు వచ్చిన తమ్మారెడ్డి భరద్వాజ గారికి కృతజ్ఞతలు. టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాం. ఈనెల 18న థియేటర్స్ లోకి వస్తున్న మూవీని కూడా ఇలాగే సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ గా వీక్షణం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. నిర్మాత అశోక్ రెడ్డి మాట్లాడుతూ వీక్షణం సినిమా టీజర్ లాంచ్ చేసిన తమ్మారెడ్డి భరద్వాజ గారికి కృతజ్ఞతలు. మా మూవీ టీజర్ మీకు బాగా నచ్చిందని తెలుస్తోంది. ఎక్కడా ల్యాగ్ లేకుండా మిమ్మల్ని ఎంగేజ్ చేసే చిత్రమిది. ఫన్, లవ్, సస్పెన్స్, మిస్టరీ వంటి అన్ని ఎలిమెంట్స్ మా సినిమాలో ఆకట్టుకుంటాయి. అన్నారు. దర్శకుడు మనోజ్ పల్లేటి మాట్లాడుతూ నేను రామానాయుడు ఫిల్మ్ స్కూల్ లో కోర్స్ చేశాను. ఒకరోజు విక్టరీ వెంకటేష్ గారు ఒక మాట చెప్పారు. ఈ ప్రపంచంలో అత్యంత కష్టమైన పని ఏంటంటే మన పని మనం చూసుకోవడం. ఆయన చెప్పిన ఆ మాటే మా వీక్షణం సినిమాకు కథా నేపథ్యం. మా చిత్రంలో హీరో ఎప్పుడూ పక్కోడి లైఫ్ లో ఏం జరుగుతుందో చూడాలనే ఉత్సాహంలో ఉంటాడు. ఆ ఉత్సాహం వల్ల అతనికి జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి అనేది సినిమాలో ఆసక్తికరంగా చూపిస్తున్నాం. మా టీమ్ అంతా కష్టపడి కాకుండా ఇష్టపడి మూవీ కోసం వర్క్ చేశాం. ఈ రోజు మమ్మల్ని బ్లెస్ చేసేందుకు వచ్చిన భరద్వాజ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ నెల 18న థియేటర్స్ లో మా మూవీ చూసి సపోర్ట్ చేయండి. టీజర్ లాంచ్ రోజే చెబుతున్నా, మేము తప్పకుండా సక్సెస్ మీట్ నిర్వహిస్తాం. ఆ రోజు మళ్లీ మీ అందరినీ కలుస్తాము. అన్నారు.

# రామ్ నగర్ బన్నీ కంప్లీట్ ఎంటర్ టైనర్ నా ఫస్ట్ మూవీ కావడం హ్యాపీగా ఉంది

**'ఆటిట్యూడ్ స్టార్' చంద్రహాస్**



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా "రామ్ నగర్ బన్నీ". విస్మయ శ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన "రామ్ నగర్ బన్నీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు 'ఆటిట్యూడ్ స్టార్' చంద్రహాస్ రామ్ నగర్ బన్నీ సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా నా డెబ్యూ మూవీ కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి ఎంట్రీ మరొకరికి దొరుకుందని అనుకోను. మరికొద్ది గంటల్లో సినిమా రిలీజ్ కు వస్తోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎగ్జైటింగ్ గా ఉన్నాను. అయితే సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందనే కాన్ఫిడెన్స్ మా టీమ్ అందరిలో ఉంది. నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రామ్ గోపాల్ వర్మ గారు నా గురించి హీరో క్వాలిటీస్ అన్నీ ఉన్నాయని చెప్పడం సంతోషంగా ఉంది. అలాగే మా "రామ్ నగర్ బన్నీ" సినిమా చూసి మీకు నచ్చకుంటే నాకు మీ టికెట్ ఫొటోతో ఇన్ స్టా ద్వారా చెప్పండి మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాను. సినిమా మీద నమ్మకంతోనే అలా అన్నాను. "రామ్ నగర్ బన్నీ" సినిమాలో నేను సూపర్ హీరోలా కనిపించను. ఒక సాధారణ యువకుడిగానే కనిపిస్తా. నేను తిట్లు తింటాను, అవమానాలు ఎదుర్కొంటాను. రకరకాల జాబ్స్ చేస్తాను. కొన్నిసార్లు జాబ్ లెస్ గా ఉంటాను. అన్నిరకాల ఎమోషన్స్ చేసే అవకాశం ఈ చిత్రంలో కలిగింది. "రామ్ నగర్ బన్నీ" సినిమాను సకుటుంబంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెళ్లి చూడొచ్చు. ఒక పాటలో ముద్దు సీన్స్ ఉండేవి. అయితే అవి సెన్సార్ లో కట్ చేయించాం. కిస్సింగ్ సీన్స్ సినిమాలో ఉండవు. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు మా మూవీలో. వాళ్ల క్యారెక్టర్స్ కు పర్ఫార్మెన్స్ పరంగా మంచి స్కోప్ ఉంటుంది. అలాగే వాళ్లు అందంగా కనిపిస్తారు. నలుగురు హీరోయిన్స్ ను కథానుసారమే మా మూవీలో తీసుకున్నాం. "రామ్ నగర్ బన్నీ" సినిమాను మా నాన్నగారు ప్రభాకర్ ప్రొడ్యూస్ చేశారు. ముందు నేను వద్దనే అన్నాను. ప్రొడక్షన్ రిస్క్ ఉంటుంది. అయితే ఈ కథను మనం అనుకున్నట్లు బాగా చేయాలంటే మనమే ప్రొడ్యూస్ చేయాలని నాన్న ముందుకొచ్చారు. నాన్న ఈ సినిమాలో ఓ చిన్న రోల్ చేశారు. ఆ టైమ్ కు ఆర్టిస్టు అందుబాటులో లేకుంటే నేనే చేస్తా అని నాన్న అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మహత్ నన్ను స్క్రీన్ మీద బాగా ప్రెజెంట్ చేశాడు. ఫైట్స్, డ్యాన్స్, లవ్, ఎమోషన్, రొమాంటిక్ ఇలా..అన్ని షేడ్స్ లో నన్ను చూపించారు. ఈ సినిమా తర్వాత నేను అన్ని ఎమోషన్స్, అన్ని జానర్స్ చేయగలను అనే పేరొస్తుంది. ఆటిట్యూడ్ స్టార్ అనేది నేను పెట్టుకున్నది కాదు. "రామ్ నగర్ బన్నీ" సినిమా చూశాక నేను ఆ ట్యాగ్ కు అర్హుడిని కాదు అంటే తీసేస్తా. నన్ను ట్రోల్ చేసే వారి గురించి ఇప్పటికే నా అభిప్రాయం చెప్పాను. ట్రోల్స్ వల్ల నేను పెద్దగా బాధపడలేదు. వాటిని పాజిటివ్ గా తీసుకున్నా. నేను సినిమాలు చేసేది నన్ను ఇష్టపడే ప్రేక్షకుల కోసం. వారికి నా నటన నచ్చితే చాలు అనుకుంటున్నా. మా మూవీకి అశ్విన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. అతను అనిరుధ్ లా గుర్తింపు తెచ్చుకుంటాడని చెప్పగలను. నాకు ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయాలని ఉంది. మంచి నటుడిగా పేరు తెచ్చుకోవాలి. అవకాశం వస్తే అన్ని జానర్ మూవీస్ లో నటిస్తా. ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.